


తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| మంగళవారం 22 అక్టోబర్ - 2024 || పేజీలు : 4

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 21 :** చింతపల్లి మండలంలోని కుర్మేడ్, చింతపల్లి మండల కేంద్రంలో నాఫెడ్ సహకారంతో సోమవారం నాడు ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం ఎమ్మెల్యేను మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్లు, పిఏసిఎస్ చైర్మన్, పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని,గత ప్రభుత్వం సర్కార్ నిధులు ఇవ్వకుండా వదిలేసినా చాలా పథకాలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమానికి నిధులు విడుదల చేయడం మా చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పెట్టుబడి సాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యం.దీనికి అనుగులంగా మంత్రి వర్గ ఉప సంఘం నివేదిక రూపొందిస్తుందని,రాష్ట్ర మంత్రి వర్గ ఉప సంఘం నివేదిక ఇచ్చిన తర్వాతే తెలంగాణలో వచ్చే యాసంగి సీజన్ నుంచి రైతు భరోసా పథకం అమలు చేస్తామని,ఎకరానికి రూ.7500 చొప్పున ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రెండు లక్షల వరకు రుణాలుండి నిర్ధారణ కాని రైతు కుటుంబాలను గుర్తించి వారి ఖాతాలో నిధులను తప్పక జమ చేస్తామన్నారు.వచ్చే సీజన్ నుంచి పంటల భీమా పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం హయంలో రైతు బంధు కింద కొండలు,గుట్టలు,రియల్ ఎస్టేట్, వెంచర్లు, సాగులో లేని భూములకు సైతం దాదాపు రూ.25 వేల కోట్లు ఇచ్చారు.మా ప్రభుత్వం హయంలో కేవలం సాగులో ఉన్న భూములకే రైతు భరోసా నిధులు జమ చేస్తాం. ఇందు కోసం మంత్రి వర్గ ఉప సంఘం ఏర్పాటు చేశాం.విదివిధానాలు ఖరారు కాగానే రాబోయే పంట సీజన్ నుంచి రైతుల ఖాతాలో పంట సాయం వేస్తాం .ఆర్థిక వెసులుబాటు లేకపోయినా రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రుణ మాఫీ చేశామన్నారు. అనంతరం మండలంలోని బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 31 మందికి అందజేశారు. అదేవిధంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు 29 మందికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగ భూషణం, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్, మాజి జెడ్పిటిసి హరి నాయక్,మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి,మాస భాస్కర్,మాజి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,కొండల్ యాదవ్, మాజి ఎంపీటిసి నల్లవెల్లి సదానందం, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఏడి. శ్రీ లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి శ్రావణి కుమారి, సీఈవో మల్లేష్, తహసిల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపీడీవో సుజాత, ఆర్ ఐ సునీత, ఏ ఈ ఓ నర్సింహ్మా, బేసిక్ సంస్థ సంగమేశ్వర్ రావు,దాసరి మారయ్య, పలువురు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు, నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు,యువజన విభాగం నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ - I మెయిన్స్ పరీక్ష నిర్వహిస్తున్న పరీక్ష సెంటర్ల పరిశీలన

## - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక.







**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 21 :** సోమవారం జిల్లాలో ఏర్పాటు చేసిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేంద్రాలు,గండిపేట్ మండలం లోని మహాత్మా గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,మోయినాబాద్ మండలం అజీజ్ నగర్ లోని విద్యా జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, భాస్కర్ నగర్ లోని జోగిన్‌పల్లి బి.ఆర్ ఇంజినీరింగ్ కళాశాల సెంటర్లను జిల్లా కలెక్టర్ శశాంక పరిశీలించారు. సోమవారం నుండి 27 అక్టోబర్ వరకు నిర్వహించే గ్రూప్-I మెయిన్స్ పరీక్ష సంబంధించి చేపట్టిన విధి విధానాలపై సెంటర్ సూపరిటెండెంట్, పరీక్ష కేంద్రాల స్క్వాడ్, కాలేజీ యాజమాన్యంతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి (సోమవారం) నుండి 27వ తేదీ వరకు నిర్వహించే గ్రూప్-I మెయిన్స్ పరీక్షకు సంబంధించి నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఉండటానికి ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 11 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రాలలో 8 వేల ఎనిమిది మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు.అభ్యర్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సెంటర్ లలో కల్పించిన సదు-పాయాలను పరిశీలించామని తెలిపారు. ఈ పరిశీలనలో మొదటిగా గండిపేట్ లోని మహాత్మ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ లోని విద్యా జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, భాస్కర్ నగర్ లోని జోగిన్ పల్లి బీ.ఆర్ ఇంజినీరింగ్ కళాశాల సెంటర్లను పరిశీలించారు. పరీక్ష కేంద్రానికి అభ్యర్థులను మధ్యాహ్నం 12.30 గంటల నుండి 1.30 గంటల వరకు అనుమతించడం జరుగుతుందని, తరువాత వచ్చే వారిని అనుమతించరాదని తెలిపారు.హాల్ టిక్కెట్లు క్షుణ్ణంగా పరిశీలించాలని సెంటర్ లో నియమించిన అధికారులకు సూచించారు. ఇప్పటికే పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన టాయిలెట్స్, త్రాగు నీరును, సెంటర్ లో బ్యాగేజ్ క్లాక్ రూంను పరిశీలించడం జరిగిందన్నారు.రీజనల్ కోఆర్డినేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్,ఐడెంటిఫికేషన్ అధికారులు, లైజన్ అధికారులు పరీక్ష నిర్వహణలో తమకు కేటాయించిన విధులు పూర్తి బాధ్యతతో నిర్వహించాలని అధికారులకు తెలిపారు.ఈ పరిశీలనలో భాగంగా అదనపు కలెక్టర్ ఇబ్రహింపట్నం పరిధిలోని శ్రీ హిందూ, గురుకుల కళాశాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య అభ్యర్థులు ఎలాంటి గందరగోళ చెందకుండా పోలీసు శాఖ నుండి ప్రత్యేక నిఘాతో కూడిన బందోబస్తుతో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ అక్టోబర్ 21 :** చింతపల్లి మండల పరిధిలోని జర్పుల తండా గ్రామపంచాయతీలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుజాత ఆధ్వర్యంలో ఏఐఎస్ అధికారులు సోమవారం నాడు ఫీల్డ్ విజిట్ చేసి, వివరాలు తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. పరిశీలనకు వచ్చిన అధికారులకు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులకు ఆదేశం.





**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శాసనసభ ప్రతినిధి అక్టోబర్ 21 :** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ - 17, జిల్లా విద్యాశాఖ - 06, రెవెన్యూ శాఖ - 52, పంచాయతీ శాఖ - 04, మున్సిపల్ శాఖ - 04, జీహెచ్ ఎమ్.సి. - 01 మొత్తం 84 దరఖస్తులు అందాయన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలి



**శాసనసభ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో గత ఐదేళ్లుగా జర్నలిస్టుల ఆరోగ్య పథకం (జేహెచ్ఎస) సక్రమంగా అమలుకాకపోవడంతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే జేహెచ్ఎస అమలయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది.సోమవారం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం బంజారాహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్.వి.కర్ణన్‌ను కలిసి జేహెచ్ఎస అమలుపై చర్చించింది.పథకం అమలుకాకపోవడంతో పలువురు జర్నలిస్టులు అప్పులు చేసి చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కల్పించాలని మంత్రిని కోరారు. కాగా జేహెచ్ఎస విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, ప్రభుత్వ ఉద్యోగులతోపాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలుచేసే విషయంలో త్వరలో శాఖాపరంగా ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి చర్చిస్తామని టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర హామీ ఇచ్చారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### - కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 21 :** చింతపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై,కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ నుంచి మజురైన ఒక్కొక్కరికి 100116 రూపాయల చొప్పున లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యేను మండల తహసీల్దార్ శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు పెళ్ళికి వరంగా మారిందన్నారు. అలాగే దేశంలోనే ఈ పథకం ఆదర్శంగా నిలిచిందన్నారు.అదే విధంగా ముఖ్యమంత్రి సహా నిధి నుంచి మంజూరైన 31 చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జయిని యాదగిరి రావు,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజి ఎంపీపీ భవాని పవన్ కుమార్, మాజి జెడ్పీటిసి హరి నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి,మాస భాస్కర్,చింతపల్లి మాజి సర్పంచ్ గిరి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్,కొండల్ యాదవ్,సదనదన్, పిఏసిఎస్ చైర్మన్ వెంకటయ్య, జాల నర్సింహా రెడ్డి, తహసిల్దార్ రమాకాంత్ శర్మ,,దాసరి మారయ్య,పలువురు ప్రజప్రతినిధులు,కార్యకర్తలు, నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయండి

## మంత్రి దామోదర రాజనరసింహాతో టీయూడబ్ల్యూజే భేటీ



**శాసనసభ న్యూస్ ప్రతినిధి :** గత ఐదేళ్ల నుండి రాష్ట్రంలో జర్నలిస్ట్ హెల్త్ స్కీం (**JHS**) సక్రమంగా అమలుకాక పోవడంతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అది అమలయ్యేలా పగడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహాను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ నైతృత్వంలో ప్రతినిధి బృందం బంజారా హిల్స్ లోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో, మంత్రి దామోదర రాజనర్సింహాను, రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్.వి.కర్ణన్ ను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు **EJHS** పథకాన్ని ప్రవేశపెట్టి, హెల్త్ కార్డులు జారీ చేయగా, ఆ పథకం 2019వరకు సక్రమంగా పనిచేసిందని విరాహత్ అలీ తెలిపారు. కారణాలు ఏమిటో తెలియదు కానీ గత ఐదేళ్లుగా వైద్యం కోసం జర్నలిస్టులు కార్పొరేట్ ఆసుపత్రులకెళ్తే హెల్త్ కార్డులను తిరస్కరిస్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఐదేళ్ల కాలంలో వివిధ ప్రమాదాలు, కరోనా కాటు, ఆయా వ్యాధులకు గురై రాష్ట్రంలో దాదాపు 300మంది జర్నలిస్టులు అకాలమరణానికి గురైనట్లు ఆయన తెలిపారు. పథకం అమలుకాక పోవడంతో పలువురు జర్నలిస్టులు అప్పులు చేసి చికిత్స పొందుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని పునరుద్దరించి జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతా కల్పించాలని మంత్రి దామోదర రాజానరసింహాను కోరారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్యాకరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, **HUJ** అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

**త్వరలో ఉన్నత స్తాయి సమావేశం**

**- మంత్రి దామోదర రాజనరసింహా**

ఆరోగ్య పథకం విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలుచేసే విషయంలో త్వరలో శాఖా పరంగా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి చర్చిస్తామని టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర రాజనరసింహా హామీ ఇచ్చారు. ఈ పథకాన్ని ట్రస్ట్ ద్వారనైనా, థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారనైనా నిర్వహించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అధికారులతో సమావేశమై, తదుపరి జర్నలిస్టు, ఉద్యోగ సంఘాల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

శాసనసభ

మంగళవారం 22 అక్టోబర్ - 2024

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ గురించి అవగాహన




**ఆదిబట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 21 :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాదర్గుల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు పోలీసు స్టేషన్ గురించి పూర్తి స్థాయి అవగాహన కలిపించిన సీఐ రాఘవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేష్,ఎస్ఐ కె రాజు,ఎఎస్ఐ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎలిమినేడు ఎంపీపీ ఎస్ అభివృద్ధికి తన కృషి చేస్తా



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ అక్టోబర్ 21 :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు మండలప్రజా పరిషత్ పాఠశాలలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి పాఠశాలల్లో సోమవారం పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని పాఠశాల ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా సమస్యలను పరిష్కరించి పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# గడికంటి శాంతమ్మ మృతి బాధాకరం



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 21 :** చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గడికంటి పాపారావు మాతృమూర్తి గడికంటి శాంతమ్మ మృతి బాధాకరమని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. సోమవారం నసర్లపల్లి గ్రామంలోని పాపారావు నివాసానికి వచ్చిన ఎమ్మెల్యే బాలు నాయక్ శాంతమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాపారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, నసర్లపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి రాజు, రాణేమ్మ, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, కోడిదాల వెంకటయ్య ,శ్రీశైలం, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి చౌరస్తాలో బిజెపి నమో స్టాల్ (సభ్యత్వ నమోదు) ప్రారంభం

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్

**చింతపల్లి, శాసనసభ న్యూస్ అక్టోబర్ 21 :** చింతపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం, కేంద్రం నమో స్టాల్ ఏర్పాటు చేయటం జరిగింది. సోమవారం ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాల్ నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీకి మద్దతుగా భారతీయ జనతా పార్టీలో చేరాలనుకునే వారికి ప్రతి మండల కేంద్రాలలో అందరికీ ప్రజలకు అందుబాటులో నమో స్టాల్ పేరుతో సభ్యత్వ నమోదు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కేవలం మూడు రోజులు మాత్రమే ఉన్నందువల్ల నమోదు ప్రక్రియ మండలంలో వేగవంతం చేసి దేవరకొండ నియోజకవర్గం లో చింతపల్లి మండలం అత్యధిక సభ్యత్వ నమోదు చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కుంభం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు కనిగిరి గోవర్ధన్, బీజేవైఎం మండల అధ్యక్షులు కుందేల




శ్రీశైలం యాదవ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జ అభినవ్ గౌడ్, బూతు అధ్యక్షులు మోర వెంకటరమణ,మొగిలమోని రవి, పాలకూర రాజు, గడ్డి మహేందర్, మేకల నరసింహ్మా తదితరులు

# క్రీడలపట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలి

- నందివనపర్తిలో విజయవంతంగా ముగిసిన క్రికెట్ పోటీలు
- యువకులంతా కలిసికట్టుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి
- ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలి



**యాచారం, శాసనసభ న్యూస్ అక్టోబర్ 21 :** యువత చెడు అలవాట్లకు పోయి తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని ఉద్దేశంతో యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో దసరా ఉత్సవాల సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయనే ఉద్దేశంతో నందివనపర్తి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ కి మొదటి బహుమతి నూకం కృష్ణ,రెండవ బహుమతి కొండాపురం నాగరాజు,మూడో బహుమతి బండి సర్దార్ వల్లభాయ్ పటేల్ బహుమతుల ప్రధానోత్సవం అందజేయడం జరిగింది. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరాలని యువతకు సూచించారు. యువతకు చదువులతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే అన్నారు. ఇలాంటి క్రీడలు నిర్వహించడం వల్ల యువతలోని నైపుణ్యాలను బయటకు తీయవచ్చని తెలిపారు. గెలుపోటములు ఆటలో సహజమని, ఎప్పుడు కూడా ఆటల,పోటీలలో ఓటమిని కూడా గెలుపుగా స్వీకరించాలని యువతకు సూచించారు. యువత అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. యువకులంతా కలిసికట్టుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఆటల,పోటీలు యువత మధ్య స్నేహ,సంబంధాలను పెంపొందిస్తాయని,వివిధ జట్ల మధ్య ఐక్యత పెరిగి స్నేహం మరింత బలపడుతుందని అన్నారు. యువత క్రీడలను అలవాటు చేసుకుంటే ఆరోగ్యంతో పాటు తెలివి,తేటలు పెరుగుతాయన్నారు. జీవితంలో చదువు ఎంత ప్రాముఖ్యమో, క్రీడలు కూడా అంతే ప్రాముఖ్యమని, క్రీడలతో య-ువత క్రమశిక్షణతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకునే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాల వైపు పోకుండా ఇలాంటి క్రీడలు దోహదపడతాయని అన్నారు. ఎప్పటికప్పుడు క్రీడల పట్ల శ్రద్ధ చూపడం వల్ల అనేక రుగ్మతల వల్ల నుంచి బయట పడే అవకాశం లభిస్తుందన్నారు. ఈ మధ్యన యువత చెడు అలవాట్లకు, మద్యానికి, డ్రగ్స్ కు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత ఆ చెడు అలవాట్ల వైపు పోకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలని కోరారు. గ్రామంలోని యువతను అన్ని విధాలా ప్రోత్సహిస్తామని చెప్పారు.క్రీడాకారులకు, యువతకు తమ వంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. ఈ క్రీడా టోర్నమెంట్ కి ఇంత పెద్ద ఎత్తున ఆదరించిన యువకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మొదటి బహుమతి విక్రమ్ టీం,రెండో బహుమతి వెంకటేష్ టీం, మూడో బహుమతి శంకర్ టీంలకు ఆర్గనైజర్స్ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ,ఆర్గనైజర్స్ , పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ప్రపంచ సాహితి కళా జాతరలో మద్దెల శశికళకు జాతీయ పురస్కారం



యాచారం శాసనసభ న్యూస్ ( అక్టోబర్ 21) : యాచారం మండల సొసైటీ డైరెక్టర్ మద్దెల శశికళకు ప్రపంచ సాహితి కళా రంగంలో జాతీయ పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో ప్రపంచ తెలుగు సాహితి కల రంగ జాతర కొనసాగింది. ఐఎఎస్ఓ గుర్తింపు కలిగిన సాహితి సంస్థ శ్రీ శ్రీ కళావేదిక సీఈవో కత్తిమండ ప్రతాప్ అంతర్జాతీయ కన్వీనర్ ఉండి రమావతి దేవి ,జాతీయ కన్వీనర్ హిస్టరీ భూషణం ఈ పురస్కారాన్ని అందించారు.గాయకురాలిగా అవార్డు రావడం ఎంతో సంతోషం:మద్దెల శశికళ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, తాడిపర్తి గ్రామం చిన్ననాటి నుండి బతుకమ్మ పాటలు, వీధి నాటకాలు, జానపద గేయాలు, వివిధ రంగాలు సాంప్రదాయ ప్రదర్శనలు , కళా జాతరలో ప్రదర్శించారు. బతుకమ్మ కోలాటలు, వీధి నాటకాలు ఆమెకు ఎంతో ఇష్టపూర్వకంగా సాధన చేసింది. మహిళలకు కళా రంగంలో ఆదర్శంగా నిలిచింది. ఆమె రాజకీయాలలో పేద ప్రజలకు సేవ చేసుకుంటూ ప్రజా ప్రతినిధిగా ప్రజలకు వారధిగా ఉంటూ ఆమెకిష్టమైన కళా రంగంలో ముందుకు సాగింది. ఆమె కుటుంబమంతా మద్దెల శశికళలను ప్రోత్సహించడంతో ఆనందం వ్యక్తం చేసింది. ఆమెకు అవార్డు రావడం గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ఏ రంగంలోనైనా సాధన చేస్తే ముందుకు సాగడం ఆమె ఆదర్శంగా నిలిచిందని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుర్మిద్ద చర్చిలో కృతజ్ఞతార్పణల పండుగ



యాచారం శాసనసభ న్యూస్, (అక్టోబర్ 21) : యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద ఎంబీ కర్మెల్ చర్చిలో స్థానిక సంఘం పాస్టర్ రెవ.కె.దినాకర్ ఆధ్వర్యంలో ఘనంగా కృతజ్ఞతార్పణల పండుగ నిర్వహించారు. ఈ యొక్క కృతజ్ఞతార్పణల పండుగలో సంఘస్తులు, యూత్ సభ్యులు, చక్కటి పాటలతో, ప్రార్థనలతో దేవుణ్ణి ఆరాధించారు. ఆయా స్థలాల్లో స్థిరపడిన వారు కూడా కృతజ్ఞతార్పనల పండుగలో పాల్గొన్నారు. అనంతరం సంఘస్థులను ఉద్దేశించి పాస్టర్ రెవ. దినాకర్ ప్రసంగించారు. క్రైస్తవ,సంఘస్థుల జీవితాల్లో చేసిన మేలులను బట్టి, వారి వారి పంట పొలాల్లో పండిన ఫలాలను దేవునికి తీసుకువచ్చి అర్పించడమే కృతజ్ఞతార్పనల పండుగ యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. యేసుక్రీస్తును ప్రతి ఒక్కరూ ఆరాధించాలని అన్నారు. ఏసుక్రీస్తు సమస్త మానవాళికి రక్షకుడని కొనియాడారు. క్రైస్తవ సోదరులు ఏసుక్రీస్తును గూర్చి సువార్తను ప్రకటించాలని చెప్పారు. పరిశుద్ధ గ్రంథం బైబిల్ బతుకు బాటను నేర్పిస్తుందన్నారు. కృతజ్ఞతార్పణల పండుగ సందర్భంగా యేసుక్రీస్తును గూర్చి ప్రతి ఒక్కరికి చాటి చెప్పాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఏసుప్రభు చూపిన మార్గంలో నడవాలన్నారు. సంతోషంతో ఇచ్చే వారిని దేవుడు ఎంతో, ఉన్నతంగా ప్రేమిస్తాడని చెప్పారు. అనంతరం సంఘస్థులకు కృతజ్ఞతార్పణల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంఘస్తులు తీసుకువచ్చిన పంటను, ఫలాలను సంఘంలో వేలం వేశారు. ఈ కృతజ్ఞతార్పణల పండుగలో పాస్టర్లు రెవ. బాలరాజ్, జి. ఎఫ్రాహెం, ఈర్మియా, యోబు, జి. రాందాస్, సంఘం పెద్దలు ఏమీమా, సోమలింగం, రామచంద్రి, జోసెఫ్, లక్ష్మయ్య, వెంకటయ్య, కద్దాల్ సంఘస్థులు, కుర్మిద్ద సంఘస్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో ఫీజ్ రియాంబర్స్మెంట్ మరియు స్కాలర్ షిప్ ల నిధులు వెంటనే విడుదల చేయాలి- యం.డి.రఫీ



చండూర్ అక్టోబర్ 21 (శాసనసభ న్యూస్) : తెలంగాణ లో బహుజన బిడ్డలు బీసీ, యస్ సీ, ఎస్టీ మరియు ముస్లిం విద్యార్థులు ఫీజ్ రియాంబర్స్మెంట్, స్కాలర్ షిప్ లపై ఆధారపడి విద్య అభ్యసిస్తున్నారు, ప్రభుత్వం సకాలం లో నిధులు ఇవ్వకపోతే ప్రయివేట్ కళాశాలు మనుగడ సాగించలేక మూతపడే ప్రమాదం ఉంది, ఈ చర్య బహుజనులకు ఉన్నత మరియు సాంకేతిక విద్య ను దూరం చేసే కుట్ర గా ఉంది,ఇప్పటికి కోర్స్ పూరతైనా విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికేట్స్ ఇవాలేని పరిస్థితి తో విద్యార్థులు పై చదువులకు ఉద్యోగాలకు దూరం అవుతున్నారు, విద్యార్థులు వారి కుటుంబాలు ఆవేదన చెందు తున్నారు, తెలంగాణ ను సుసాధ్యం చేసింది విద్యార్థి ఉద్యమలే, విద్యార్థి ఉద్యమాలతో ప్రభుత్వాలే తారుమారు అయిన అనుభవాలు అనేకం, ఈ విషయాన్ని గమనించి రాష్ట్ర ప్రభుత్వం రియాంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని విద్యార్థుల పక్షాన తెలంగాణ రిపబ్లికన్ పార్టీ డిమాండ్ చేస్తుంది..అలాగే ప్రయివేట్ స్కూల్ %డ% కాలేజ్ అధ్యాపకుల కుటుంబాలకు ఆరోగ్య భద్రత కోసం ఇరువై లక్ష వరకు హెల్త్ కార్డులు, అరువై సంవత్సరాలు పై బడిన ఉపాధ్యాయులకు పెన్షన్ ఇవ్వాలని, గ్రామీణ ప్రాంతంలోని విద్యా సంస్థలకు పావుల వడ్డీతో ఇరువై లక్షల వరకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.. అలాగే విద్యా సంస్థల్లో పోటీ పరీక్షల కు అనుగుణంగా లైబ్రరీలను ఏర్పాటు చేయాలని తెలంగాణ రిపబ్లికన్ పార్టీ, జిల్లా కార్యదర్శి యం. డి రఫీ డిమాండ్ చేశారు.

# సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ - కొరిమి ఓంకారము



చండూర్ అక్టోబర్ 21 (శాసనసభ న్యూస్) : ప్రియతమ నాయకులు మునుగోడు శాసన సభ్యులు శ్రీ కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారం తో చండూరు మండలము లో పన్నెండు గ్రామాల్లోని ఇరువది రెండు మంది లబ్ధిదారులకు మంజూరి అయిన ఐదు లక్షల యాభై ఒక్క వేయి రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారము పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో మాజి ఎంపీటీసీ ఇరిగి రాజు, పోలు వెంకట్ రెడ్డి, మాజి సర్పంచ్ శాపిడి రాములు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కలకొండ వెంకటయ్య,చొప్పరి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు పాల్పడితే చర్యలు తప్పవు :- ఎమ్మెల్యే
# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



దేవరకొండ అక్టోబర్ 21శాసనసభ న్యూస్ ప్రతినిధి : నేరేడుగొమ్ము మండల పరిధిలోని పేర్వాల గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ .అనంతరం ఎమ్మెల్యే గారిని PACs చైర్మన్,డైరెక్టర్లు శాలువాతో సత్కరించారు.రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మోసాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే బాలు నాయక్ హెచ్చరించారు. రైతును రాజును చేయాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలిపారు. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించి రైతు పక్షపాతిగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు అండగా నిలిచారని తెలిపారు. ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి సరైన మద్దతు ధర ఉంటుందని అన్నారు. నాణ్యత లోపం పేరుతో రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతు పండించిన ఏ గ్రేడు ధాన్యానికి 2320, సీ గ్రేడు ధాన్యానికి 2300 ప్రభుత్వం మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. తేమశాతం 17 వరకు ఉండాలని, కల్లాల వద్దే ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. కాంట అయిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లతో గత ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, PACs చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, జాల నర్సింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, రమేష్ నాయక్,యువజన విభాగ నాయకులు సుజీత్,సుభాష్ నాయక్,రైతులు,తహసీల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రహదారి నిర్మాణ పనులు ప్రారంభం



నారాయణపురం, శాసనసభ న్యూస్ అక్టోబర్ 21 : నారాయణపురం మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ ప్రక్కన కాలనీలో సీసీ రహదారి నిర్మాణ పనులను భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని, నియోజకవర్గానికి అవసరమైన నిధు లు ప్రభుత్వం నుంచి ఎమ్మెల్యే తీసుకొస్తారని, గ్రామా ల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సమిష్టిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో నారాయణపురం ఇంచార్జ్ ఎంపీడీవో , ఎంపీఓ కె .నరసింహారావు, నారాయణపురం పంచాయతీ కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.